రాజ్యాంగమే మనకు రక్షణ

భారత రాజ్యాంగాన్ని మనువాధుల చేరనుండి రక్షించుకుందాం
డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

సంగెం నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) : భారత రాజ్యాంగాన్ని ఎంతో కష్టపడి భారత జాతికి అంకితం చేసిన గొప్ప మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కరని,ఆయన అందించిన భారత రాజ్యాంగాన్ని మనువాధుల చెర నుండి రక్షించుకోవాలని దళిత బహుజన ప్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. గీసుగొండ మండల కేంద్రములోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమం 75 ఎండ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ కొట్లాది మంది అణగారిన వర్గాల ను బానిసత్వం, దొపిడి,పిడన. అ విద్య నుండి రాజ్యాంగం విముక్తి కల్పించిదన్నారు. భారత రాజ్యాంగం పై ప్రతీ వ్యక్తి అవగహన పెంపొందించుకొవాలన్నారు. .దళిత వాడలలో సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. ఎన్నికల హామీలలో ఇచ్చిన వాగ్దానాలను తూచ తప్పకుండా అమలు చేయాలని,అంబెడ్కర్ ఆభయ హస్తం పథకాన్ని వేంటనే ప్రారంభించాలని, ప్రతినెలా నిర్వహించే పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామ సెంటర్ లో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, న్యాయవాది కలకొటి మహేందర్,రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్, నేరెళ్ళ బస్వారెడ్డి, గిన్నారపు శ్రీకాంత్, రాసమల్ల ఇంద్రసేన, రాములు, రాజు, కిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద బస్ ఎక్స్ప్రెస్ స్టాప్ బోర్డు ఏర్పాటు

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 27(వుదయం): బుగ్గారం మండలం బుగ్గారం ఏక్స్ రోడ్డు వద్ద ఎక్స్ ప్రెస్ బస్ ఆగుట కొరకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో జగిత్యాల డిపో మేనేజర్ సునీత మేడం ఆదేశాల మేరకు ఎక్స్ రోడ్డు వద్ద బస్ స్టాప్ బోర్డు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- జూనియర్ సివిల్ జడ్జి అసాదుల్లా షెరీఫ్

లక్షెట్టిపేట నవంబర్ 27:(వుదయం ప్రతినిధి):- విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి అని జూనియర్ సివిల్ జడ్జి అసాదుల్లా షరీఫ్ అన్నారు. బుధవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల(బాలికల) పాఠశాలలో విద్యార్థినులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అసదుల్లా షరీఫ్ మాట్లాడుతూ..... విద్యార్థులకు బాల్యవివాహాల గురించి, బాలిక విద్యా ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంతోపాటు బార్ కౌన్సిల్ అడ్వకేట్స్ లీగల్ లిటరసీ, సివిల్ సప్లై రూల్స్ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ కే. రమా కళ్యాణి, విద్యార్థులకు న్యాయ విజ్ఞానం కల్పించినందుకు అవగాహన పరిచినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ గడిగొప్పుల కిరణ్ కుమార్, ఇ.రాజేశ్వరరావు కారుకూరి సురేందర్,పద్మ, శ్రీధర్, బార్ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీ నేరెళ్ల రాజేష్, రెడ్డి మల్ల ప్రకాశం, శివ శంకర్, రవికుమార్, గణేష్, గాండ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

పరకాల బాలుర పాఠశాలలో వంట మనిషి సహాయకురాలు నియామకం కోసం దరఖాస్తు చేసుకోండి

పరకాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) యందు మధ్యాహ్న భోజనం నిర్వహణ కొరకు వంట నిర్వాహకురాలు మరియు సహాయకురాలు నియామకం కొరకు దరఖాస్తులు కోరనైనది అర్హత గల మహిళా మండలి గ్రూప్ సభ్యులు తేది 30 నవంబర్ 2024 లోపు స్థానిక పరకాల పట్టణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరనీ పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు తెలిపారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 27(వుదయం): గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ అవసరమైన వారికి వైద్య చికిత్సలు నిర్వహిస్తున్న లైన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అల్లిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది.దాదాపు 130 మంది వ్యాధిగ్రస్తులు శిబిరంకు హాజరు కాగా డాక్టర్ పరీక్షించి 85 మందిని ఆపరేషన్6 కు ఎంపిక చేయగా మొదటి విడతగా 40 మందిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపనున్నట్లు తెలిపారు. మిగతా 45 మందిని మరొక ఎంపిక చేసిన తేదీ రోజున పంపడం జరుగుతుందని శిబిరం నిర్వాహకులు తెలిపారు. కాగా ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి నేత్ర వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు చేరువగా వైద్యం అందిస్తుందన్నారు. గ్రామాల్లో మరిన్ని క్యాంపులు ఏర్పాటు చేసి పేదలకు వైద్య చికిత్సలు చేయాలన్నారు. ప్రజలు కూడా ఈ లయన్స్ క్లబ్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. సింగరావుపేట మాజీ సర్పంచ్ బక్కం జయశ్రీ – కృష్ణమూర్తి తో పాటు మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేశ్ లను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిబిరంలో చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్,ప్రోగ్రాం చైర్పర్సన్ కట్ల శ్రీనివాస్, ముల్లె రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, మానపురి శ్రీనివాస్, ఐల్నేని వెంకటేశ్వరరావు, మరిపెల్లి శ్రీనివాస్, దోపటి దేవదాస్, తాటిపాముల అనిత, కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్, మెడికల్ ప్రాక్టీషనర్ ఎలిగేటి గంగాధర్, మోర వెంకటేశం, చిలువేరి మహేశ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం...

జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ కే ప్రసాద్

కోరుట్ల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడానికి లీగల్ సర్వేసెస్ ఉంటుందని జిల్లా లీగల్ సర్వేసెస్ అథారిటీ సెక్రటరీ కే ప్రసాద్ అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రంలో న్యాయ చట్టాలపై సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈసందర్భంగా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ కే ప్రసాద్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవలు లోక్ అదాలత్ బాల్య వివాహాల నిషేధం సైబర్ క్రైం నేరాలు తదితర వివిధ అంశాలపై అవగాహన కల్పించారు బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు సీనియర్ సిటీజన్లకు అందిస్తున్న సేవలకు గాను సఖీ గౌరవ సలహాదారుగా అందిస్తున్న సేవలకు గాను హరి ఆశోక్ కుమార్ ను జిల్లా లీగల్ సర్వీసేస్ సెక్రటరీ ప్రసాద్ జిల్లా సంక్షేమ అధికారి నరేష్ లు సన్మానించారు ఈసదస్సులో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి నరేశ్ సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు సఖీ కమిటీ గౌరవ సలహాదారు హరి ఆశోక్ కుమార్ సఖీ సీఈఓ అటుకుల జాన్సన్ సఖీ అడ్మిన్ లావణ్య సఖీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కడియం రామచంద్రయ్య చేతుల మీదగా 20.000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేత

యాదాద్రి భువనగిరి (వుదయం ప్రతినిధి): జిల్లా మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంతో ఆస్పత్రిలో చికిత్స పొంది (సి ఎం ఆర్ ఎఫ్) సహాయనిది అప్లై చేయుట కొరకై మండల ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం ని కలవగా బిజెపి తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య సంప్రదించగా వెంటనే స్పందించి ఆసుపత్రి బిల్లులు సేకరించి మన కేంద్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ జి కిషన్ రెడ్డి ద్వారా అప్లై చేయగా మంజూరైన 20000 రూపాయలు చెక్ ఈరోజు తుంగతుర్తి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య చేతుల మీదిగా లబ్ధిదారుడు బత్తిని మురళికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం జిల్లా నాయకులు నల్లబొగుళ వెంకటేష్ మండల నాయకులు బత్తిని సతీష్ గ్రామ శాఖ కార్యదర్శి నిలిగొండ నరేష్ మహేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

ప్రాథమిక విద్య లోనే ఇంగ్లీష్ పై పట్టు సాధించాలి : ఎమ్మెల్యే జారే

అశ్వరావుపేట (వుదయం ప్రతినిధి): బి రాహుల్, ఐఏఎస్, ఐ టి డి ఏ, ప్రాజెక్ట్ ఆఫీసర్ సహకారంతో ఉపాధ్యాయులు రూపొందించిన ఉద్దీపకం పుస్తకం అద్భుతం ఉద్దీపకం పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమం%డ% జి పి పాఠశాలల్లో చదువుతున్న 3 నుండి 5 తరగతుల విద్యార్థుల ఆంగ్ల భాషలో అంతరాన్ని తగ్గించడానికి 60 రోజుల పాటు విద్యార్థి వర్క్‌బుక్‌నుఆంగ్ల భాషా సుసంపన్నత తెలియజేయడాని నేను సంతోషిస్తున్నాని . భాష అనేది జ్ఞానం, సృజనాత్మకత మరియు అనుసంధానానికి తలుపులు తెరిచే శక్తివంతమైన సాధనం, ఇంగ్లిష్‌పై పట్టు సాధించడం విద్యా పనితీరును మెరుగుపరచడమే కాకుండా పెరుగుతున్న ప్రపంచీకరణ ప్రపంచంలో తమను తాము ఆత్మవిశ్వాసంతో వ్యక్తీకరించడానికి విద్యార్థికి శక్తినిస్తుంది. ప్రాథమిక విద్య అనేది విద్యార్థి ఎదుగుదల పథాన్ని నిర్మించేదని. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం ముఖ్యంగా గణితం మరియు ఆంగ్లం, నాణ్యమైన ఫలితం కోసం ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలిని . ఈ కొత్త పుస్తకాన్ని విద్యార్థులకు అందించడం సంతోషకరం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో, ఉత్సుకత మరియు సృజనాత్మకతను ప్రేరేపించే ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా ఆంగ్ల భాషలో అంతరాన్ని తగ్గించడానికి 60 రోజుల పాటు విద్యార్థి వర్క్‌బుక్‌ను సంపూర్ణ విద్యను అభ్యసించే విధంగా ఉపాధ్యాయుల లక్ష్యంగా పెట్టుకోవాలని. అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు వారి చదవడం, రాయడం, మాట్లాడటం మరియు వినడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో మార్గనిర్దేశం చేసి, విద్యార్థుల భవిష్యత్ అభ్యాసానికి బలమైన పునాదిని నిర్మించేలా చేస్తారని ఆశిస్తున్నా అని ఎమ్మెల్యే తెలియజేశారు భాష నేర్చుకోవడంలో క్షితిజాలను విస్తరించడానికి ఉత్సాహంతో ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటారని, నేర్చుకున్న ప్రతి కొత్త పదం మరియు భాగస్వామ్యం చేయబడిన ప్రతి కథ మీ ఎదుగుదలకి కృషి చేస్తుందని. భాష అనేది వ్యాకరణం మరియు పదజాలం మాత్రమే కాదుబీ ఇది కమ్యూనికేషన్, అర్థం చేసుకోవడం మరియు మీ ఆలోచనలు మరియు ఆలోచనలను వ్యక్తపరచడం. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసే అద్భుతమైన పురోగతిని చూపిస్తారని ఆశిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రత్నకుమార్

- కార్యదర్శి గా గోపి ఏకగ్రీవంగా ఎన్నిక - జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

పినపాక , (వుదయం ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ %డ% వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం కొత్తగూడెంలో ఏకగ్రీవంగా జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రత్న కుమార్ (వార్తతరంగాలు) , ప్రదాన కార్యదర్శిగా శెట్టి గోపి (టైమ్స్ పవర్) ,కోశాధికారిగా డొంకన చంద్రశేఖర్ (వి5) , ఉపకోశాదికారిగా ఎస్. ఋషి కుమార్ (నేటిసూర్య), ఉపాధ్యాయులు గా రవి(999 టి వి), రామారావు(తొలి క్రాంతి), జాయింట్ సెక్రెటరీగా బాలకృష్ణ (95న్యూస్), ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జి.శ్రీనివాసరావు (మన ప్రగతి), రంజిత్ ఆనంద్(మీ వార్త),చీఫ్ అడ్వైజర్స్ గా కె. రవీందర్ (తెలుగు నాడు), డి. శ్రీనివాస్(డిఎస్ఆర్ హబ్), కార్యవర్గ సభ్యులుగా , ధర్మారావు, వి. నాగయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రత్న కుమార్, ప్రధాన కార్యదర్శి గోపి మాట్లాడుతూ... జిల్లాలో విలేఖర్లు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించేలా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అలాగే విలేఖర్లకు ఇళ్లు, ఇళ్ల పట్టాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. ప్రెస్ క్లబ్ లో ఇన్న జర్నలిస్ట్ ల అందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని ఇంకా విలేఖర్ల కుటుంబాలకు ఉచిత వైద్య, విద్య సదుపాయాలు కలిగేలా కృషి చేస్తామని హామిని చ్చారు.

జీతభత్యాలు రాక ఆర్థికంగా నలిగిపోతున్న 1962 సిబ్బంది

- మూగ జీవాల సేవల్లో ప్రథమం జీతాల్లో అధమం - 1962 సిబ్బందిని పట్టించుకోని ప్రభుత్వం

గద్వాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) : 1962 వారు మూగజీవాల బాధను అర్థం చేసుకొని చికిత్స చేసే సేవకులు, మూగజీవాలకు ఏ చిన్న ఆపద వచ్చిన ఒక్క ఫోన్ కాల్ తో క్షేత్రస్థాయికి వచ్చి చికిత్స అందించే నిపుణులు అలాంటి సిబ్బందికి సమయానికి జీతాలు రాక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నారు. 2017 వ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలను రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన 100 వాహనాలు క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలు అందిస్తూ పాడి రైతు ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రశంసలు సేవల వరకే పరిమితమయ్యాయే తప్పా వారి కష్టాలను తీర్చలేకపోయాయి. వివరాల్లోకి వెళితే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 100 వాహనాల్లో పనిచేస్తున్న పశు వైద్యాధికారి, పారావెట్ పైలెట్, హెల్పర్ లకు ఈఎంఆర్ అనే సంస్థ నడిపిస్తున్నా సకాలంలో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయితే తప్ప సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఉద్యోగుల కుటుంబ పోషణ భారమైందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈఎమ్ఐర్ అనే సంస్థ సిబ్బందికి నిధులు సర్దుబాటు చేసినా ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాకపోవడంతో బకాయి పడ్డ జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. 1962 వాహనాల్లో మందులు కూడా నిండుకోవడంతో క్షేత్రస్థాయిలో మూగజీవాలకు వైద్యం అందించలేని అభివా పరిస్థితి వచ్చిందని సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో పనిచేసే 1962 సిబ్బందికి వేతనాల కు నిధులు విడుదల చేయాలని, పథకం ప్రవేశపెట్టిన నాటి నుండి ఉ ద్యోగుల జీతాల పెరుగుదల లేదని జీతాలను పెంచి ఉద్యోగులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మల్లేష్ 1962 ఉద్యోగి గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయకపోవడంతో వేతనాలు రావడం లేదని దీనితో పనిచేస్తూ ఆర్థికంగా ఉద్యోగులు చితికిపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగుల వేతనాలను పెంచి సకాలంలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రం గా ఏర్పాటు చేయాలి

- యువత మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు
- మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు

పరకాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి):పరకాల ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని మరి ముఖ్యంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గారు కూడా ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని విరివిగా ప్రచారం చేస్తున్నారని అలాగే విద్యార్థులు చెడు సావాసాలతో మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. యుక్త వయసులో విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదిగి భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకుని కన్న తల్లి తండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చని ఆయన ఎక్సైజ్ యస్ ఐ సులోచన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ శుష్మ , మండల వైద్యాధికారి స్థానిక యస్.ఐ, శివకృష్ణ, ఎక్సైజ్ యస్.ఐ సులోచన, మాదక ద్రవ్యాల నిర్మూలన కమిటీ సభ్యులు పద్మ, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ సర్దార్, కళాశాల లెక్చరర్లు మాధవి, లత, రవీందర్, వీర్యా, ప్రసాద్, మహిపాల్ రెడ్డి, కృష్ణ మోహన్, సునీల్ కుమార్, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

గౌరీ శంకర్ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్...

కుత్బుల్లాపూర్, నవంబర్ 27,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత నేత బుడ్డా లింగం గౌడ్ తనయుడు, స్థానిక కార్పొరేటర్ బుడ్డా విజయ శేఖర్ గౌడ్ సోదరులు బుడ్డా గౌరీ శంకర్ గౌడ్ దశదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని చింతల్ చంద్ర నగర్ లోని వారి నివాసంలో జరిగిన కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని బుడ్డా గౌరీశంకర్ గౌడ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

అనంతరం బుడ్డా గౌరీశంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ....

కుత్బుల్లాపూర్, నవంబర్ 27,(వుదయం ప్రతినిధి),125 – గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లో కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శ్రీ ధర్మశస్త్ర శరణం అయ్యప్పను కొలవడం ద్వారా ఈతిభాదలు తొలగి జీవితంలో సుఖశాంతులు చేకూరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ కృష్ణ...

కుత్బుల్లాపూర్, నవంబర్ 27,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లిలో అనబోయిన సందీప్ యాదవ్ నూతన గృహ ప్రవేశం, కుమారుడి ఉయ్యాల వేడుకల కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ చిన్నారిని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భరత్ కుమార్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, సీనియర్ నాయకులు వేణు గౌడ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్, నాయకులు శ్రీధర్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు నుండి కాళేశ్వరం ముక్తే స్వార స్వామి దేవస్థానం కాలినడకన భక్తులు

చెన్నూరు నవంబర్ 27వు దయం : చెన్నూర్ మండలం లోని వివిధ గ్రామాల నుండి భారీగా బజానాకళాకారులు పరపవిత్రమైన మాసం కార్తీక మాసం శివుని కి ఇష్టమయినా మాసం కార్తీక మాసం ఉతరం తెలంగాణ కురెండొవ కాశిగా పేరు పొందిన కాళేశ్వరం ముక్తే స్వార స్వామి దేవస్థానం కు చెన్నూర్ మండలం లోని భజన కళాకారులూ కాలినడకన చెన్నూర్ లో ని అయ్యప్ప స్వామి టెంపుల్ నుండి కాళేశ్వరం వరకు భక్తి పాటలతో భజన చేసుకుంటూ వెళ్లారు జిల్లా నుండి భజన అధ్యక్షలు దురశెట్టి వెంకట చారి, ఎర్రోజు రమేష్ చారి మాట్లాడుతూ భజన కళాకారులు ఒకప్పుడు ఉన్న కలలు భజన కలలు వన్నె తగ్గాయని అన్నారు ట్విట్టర్ ఫేస్బుక్ ఇంటర్నెట్ మాందియమాల వల్ల అప్పుడు అప్పుడు ఉన్న కలలు పూర్తిగా వండి తగ్గాయని అన్నారు వీధి భాగోతం చిరుతల రామాయణం వీధి భాగోతం గుళ్లో భజనలు పూర్తిగా తగ్గాయి అన్నారు తెలంగాణ వచ్చిన కానుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పటికైనా భజన కళాకారులను గుర్తించింది లేదు ఈ భజన కళాకారులను గుర్తించి ప్రతి ఒక్క గ్రామంలో ప్రతి ఒక్క పల్లెలో భజన కళాకారులు ఉన్నారు పూర్తిగా భజననే నమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు ఇలాంటి కళాకారులను గుర్తించి ప్రభుత్వం ధూప దీప నైవేద్యం కిందఅయ్యగారులు ను వాళ్లను ఎలాగైతే గుర్తించారో ఈ భజన కళాకారుల భజన కళాకారులు నిత్యం భగవాన్ నామ స్మరణ భగవాన్ సంకీర్తనలు భజనలు చేస్తున్నారు కాబట్టి ఈ భజన కళాకారులకు కూడా జీవన భృతి జీతంలా ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమం లో పలువురు భజన మండలి సభ్యులు పాలొగొన్నారు

ప్రగతినగర్ స్మశాన వాటికను అభివృద్ధి చేయండి...

: సిపిఎం నాయకులు

కుత్బుల్లాపూర్, నవంబర్ 27,(వుదయం ప్రతినిధి),ప్రగతి నగర్ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని సిపిఎం నాయకులు ప్రగతి నగర్ స్మశాన వాటికను సందర్శించిన సందర్భంగా బాచుపల్లి సిపిఎం మండల కార్యదర్శి బి. వెంకట్రామయ్య మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడి నుమారు ఐదు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోలేదని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల చెత్త డంపింగ్ యార్డ్ గా మారిన స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనలో అలసత్వం వహిస్తున్న మున్సిపల్ అధికారులు వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా స్మశాన వాటికను వెంటనే శుభ్రం చేయించాలని నీటి సౌకర్యం కల్పించాలని నిర్మించి ఉన్న రూములకు తలుపులు కిటికీలు ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యం కొరకు వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. స్మశాన వాటిక అసాంఘిక కార్యకలాపాలకు, మద్యపాన కేంద్రంగా మారిందని ఇది అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దాదాపు 20 లక్షల రూపాయల నిధులు స్మశాన వాటికి అభివృద్ధి కోసం సిద్ధంగా ఉన్నాయని వివరించారు. స్మశాన వాటికని శుభ్రపరిచి నీటి సౌకర్యం కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాచుపల్లి మండల నాయకులు ఎం చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు సంతోష్, స్థానిక సిపిఎం నాయకులు జి వెంకటరాజ్యం,అక్బర్ అలీ ఖాన్, ఎస్ ప్రభాకర్, వి వి రావు, శ్రీనివాస్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి విశ్వవ్యాప్తం చేయాలి

–రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు చిట్యాల ఐలమ్మశ్వేత

సూర్యాపేట మఠంపల్లి నవంబర్ 27(వుదయం) రజాకార్ల, పెత్తందారీ భూస్వామ్య వ్యవస్థపై పోరాటం చేసిన సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి విశ్వవ్యాప్తం చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు శ్వేతఐలమ్మ అన్నారు. మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన సన్నిధిన ఉన్న మట్టపల్లి రజక సత్రం నందు బుదవారం నిర్వహించిన రజక కులస్తుల కార్తీక బోజనాల కార్యక్రమాలలో శ్వేత ఐలమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.... మహిళలుఅన్ని రంగాలలో రాణించాలని, ఆమె పోరాట స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ ప్రశ్నించేహక్కు అలవర్చుకోవాలన్నారు. రజక కులస్తులు ఐకమత్యం తో కలిసిమెలిసి ఉండి అన్ని రంగాలలో రాణించాలన్నారు. మట్టపల్లి పుణ్యక్షేత్రం లో ఐలమ్మ పేరుతో రజక కుల సత్రం భవనం నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం కమిటి సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులు రిటైర్ ఎమ్ వి ఐ ఇన్స్పెక్టర్ రాచకొండ బాబు, పిల్లుట్ల శ్రీనివాస్, మట్టపల్లి రజక సత్రం కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి రేపాకుల కోటయ్య, కోశాధికారి దుగ్గి వర్మ, సట్టు నాగేశ్వర్ రావు, పొనుగోటి కోటయ్య, చికుళ్ల లింగయ్య రేపాకుల గంగా శంకర్, ఇందిరాల రామక్రిష్ణ నాగరాజు, అల్వాల ఉపేందర్, దుగ్గి ఉషశ్రీ అంజి చిలకరాజు శ్రీను వడ్లాణ పు శ్రీను కమిటి సభ్యులు రజక కులస్తులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షునిగా మరోసారి అబ్దుల్ అజీజ్

రామకృష్ణాపూర్/ నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల జిల్లాలోని ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ట్రాస్మా జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ అబ్దుల్ అజీజ్ ని వరుసగా రెండవ సారి మంచిర్యాల జిల్లా ట్రాస్మా అధ్యక్షునిగా ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల మిత్రులు ఎదుర్కొంటున్న సమస్యలు తీరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి,ఉమ్మడి ఆదిలాబాద్,కరీంనగర్,నిజామాబాద్ టీచర్ ఎం.ఎల్.సి గా పోటీ చేస్తున్న మానేరు విద్యా సంస్థల చైర్మన్ ఆనంతరెడ్డి,సేమ్స్ ఒలింపియాడ్ ఇంచార్జి రామచంద్రారెడ్డి, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రపాణి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లయ్య పాల్గొన్నారు.

మెరుగైన వృత్తి శిక్షణ అందించడమే లక్ష్యం...

టింకరింగ్, మల్టీపర్పస్ కోర్టును ప్రారంభించిన క్రాంతి వెల్ఫే ఐఏఎస్

కుత్బుల్లాపూర్, 27 నవంబర్ (వుదయం ప్రతినిధి)యంగిస్తాన్ ఫౌండేషన్, బాష్ గ్లోబల్ సాఫ్ట్వేర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గాజుల రామారం బాలుర ప్రత్యేక సదనంలో బుధవారం టింకరింగ్ ల్యాబ్, మల్టీపర్పస్ కోర్టును డైరెక్టర్ ఆఫ్ జూవేనీలే వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీసెస్ అండ్ వెల్ఫేర్ స్ట్రీట్ చిల్డ్రన్స్ ఏఎస్ క్రాంతి వెల్ఫే ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలురులకు ఫోటోగ్రఫీ, ప్రొఫెషనల్ హెయిర్ కటింగ్, కౌన్సిలింగ్, హాస్పిటాలిటీ, హోటల్ మేనేజ్మెంట్ వంటి వృత్తుల్లో మెరుగైన శిక్షణతో పాటు క్రీడల్లో నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు టింకరింగ్ ల్యాబ్, మల్టీపర్పస్ కోర్టు ఉపయోగపడుతుందని అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన వీటిని బాలురులు సద్వినియోగం చేసుకోవాలని సదనంలో బాలురను తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చొరవను ఆమె అభినందించారు. పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి అవసరమైన నైపుణ్యాలు అవకాశాలు యంగిస్తాన్ ఫౌండేషన్ కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మిర్జా రజాక్ అలీ బేగ్, అసిస్టెంట్ చీఫ్ ప్రొఫెషన్ వింగ్ ప్రొబిషన్ వింగ్ సూపరిండెంట్ నవీన్ కుమార్, టీఎస్ ఎస్ఐజి డైరెక్టర్ అర్చన సురేష్, సూపరిడెంట్ గౌతమి, డిప్యూటీ సూపరిడెంట్ కాశీ విశ్వనాథ్, వైస్ ప్రెసిడెంట్ అండ్ సెంటర్ హెడ్ ఆఫ్ బాష్ గ్లోబల్ సాఫ్ట్వేర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ అంజాద్ ఖాన్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మ హత్యాయత్నం కాపాడిన పోలీసులు పోలీసులను అభినందించిన గ్రామస్థులు

ధర్మపురి నవంబర్ 27(వుదయం విలేకరి): మహిళ ఆత్మ హత్యాయత్నం చేసిన సంఘటనలో పోలీసుల అప్రమత్తమై కాపాడిన ఘటన మండలంలోనిరాయపట్నం గోదావరి తీరంలో బుధవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారందండపెల్లి మండలం ద్వారక గ్రామానికి చెందిన సాయిని మల్లేశ్వరి (65)అను ఆమె ఇంట్లో గొడవపడి ఆత్మహత్య చేసుకుం దామని రాయపట్నం బ్రిడ్జి పై నుండి గోదావరి నదిలో దూకుదామని ప్రయత్నిస్తుండగా రాయపట్నం చెక్ పోస్ట్ వద్ద ఉన్న ధర్మపురి పోలీస్ లు ఆమెను గమనించి అప్రమత్తమై ఆమెను కాపాడి సాయిని మల్లీశ్వరి కూతురైన కొత్త లలిత కు అప్పగించినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. మహిళ ప్రాణాన్ని కాపాడిన ధర్మపురి పోలీసులను ప్రజలు అభినందించారు.

రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో వంటగదులను శుభ్రంగా ఉంచాలి

నల్లగొండ నవంబర్ 27(వుదయం ప్రతినిధి): రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ,పాఠశాలల్లో వంటగదులను శుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తనిఖీ చేశారు. ముందుగా మండలంలోని జమస్తాపల్లి గ్రామంలో నర్సరీని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ నర్సరీలో పండ్ల మొక్కలతోపాటు, ఔషధ మొక్కలు, అన్ని రకాల మొక్కలను పెంచాలని ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కేంద్రానికి వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. సరైన తేమశాతంతో వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు తీసుకువచ్చేలా వ్యవసాయ అధికారుల అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి వంట గదిని డైనింగ్ హాల్ ,స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. వంటగదిలోనే పాత్రలను శుభ్రం చేయకుండా ఇతరచోట పాత్రలను శుభ్రం చేయాలని, ఎప్పటికప్పుడు వంటగది శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ ను వంటవారిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ కేంద్రాన్ని తనిఖీ చేసి డేటా ఎంట్రీ ని పరిశీలించారు. కాగా ఇప్పటివరకు 55% డేటా ఎంట్రీ పూర్తికాగా ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, తహసిల్దారు నరేందర్, ఎంపీడీవో విజయభాస్కర్ ,వ్యవసాయ అధికారిని పద్మ ,మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

దిలావర్పూర్ మండల కే ంద్రంలో వీడిన ఉత్కంఠత

ఫ్యాక్టరీని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన జిల్లా కలెక్టర్

సంబరాలు జరుపుకున్న రైతులు

అపోహలు నమ్మద్దు :జిల్లా ఎస్పీ

నిర్మల్, నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల కేంద్రంలో గత రెండు రోజుల నుండి కొనసాగిన ఉత్కంఠత బుధవారం రాత్రి ముగిసింది. దిలావర్పూర్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో దిలావర్పూర్, గుండంపల్లి గ్రామస్తులు బైంసా, నిర్మల్ జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన, వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం గ్రామస్తులు, రైతులు ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో జిల్లా ఎస్పీ జానకి షర్మిల బుధవారం ఉదయం నుండే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా మండల కేంద్రంతో పాటు గుండంపల్లి గ్రామంలో భారీగా పోలీసులను మోహరించారు. పలువురు గ్రామస్తులను, రైతులను ముందస్తు అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఒక్కసారిగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని తమ నిరసనను తెలియజేశారు. అనంతరం మూకుమ్మడిగా గ్రామంలోని రైతులు స్థానిక బస్టాండ్ జాతీయ రహదారిపైకి దూసుకెళ్లారు. గ్రామస్తులను బస్టాండ్ సమీపంలోనికి రానీయకుండా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించినప్పటికీ గ్రామస్తులు వారిని తోసుకుంటూ బస్టాండుకు చేరుకుని నిరసన తెలియజేశారు. పోలీసుల వాహనాలపై రాళ్లూరువ్వడానికి గ్రామస్తులు ప్రయత్నించారు. పరిస్థితులు చేయి దాటిపోతున్నాయన్న విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ గ్రామంలో జరుగుతున్న పరిస్థితులను ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరవేశారు. దీంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేస్తూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. దీంతో గ్రామస్తులు గ్రామంలో

టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిపివేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నామని, కానీ ఫ్యాక్టరీని పూర్తిగా ఇక్కడి నుండి తరించే వరకు శాంతియుతంగా నిరసన తెలుపుతామని తెలిపారు.

అపోహలు నమ్మొద్దు: జిల్లా ఎస్పీ

గ్రామస్తులు, రైతులు అపోహలను నమ్మవద్దని శాంతియుతంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్యపు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ఫ్యాక్టరీ నిలిపివేతకు సహకరించిన ఇన్చార్జి మంత్రి సీతక్కకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు సంయమనం పాటించాలని కోరారు.

నిరుపేద అమ్మాయి వివాహానికి శ్రీ సత్య సాయి అభయ హస్తం చేయూత

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 27(వుదయం): మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన పొగాకు లక్ష్మి, కీ%శ్రీశ్రీ%శే%శ్రీశ్రీ% రాజేష్ పుత్రిక చి.ల.సౌ. సౌమ్య వివాహం తేది11-12-2024, బుధవారం నిర్ణయించుకున్నామని శ్రీ సత్యసాయి అభయ హస్తం, జగిత్యాల సభ్యులను అర్థించగా, వారి ఆధ్వర్యంలో రాజేశుని ఈశ్వరయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయుల సహకారం తో వివాహానికి కావలిసిన పుస్తె, మట్టెలు, బిందె, తాంబోలం, పెళ్లిచీర, మరియు మంగళహారతి సెట్ బుధవారం సాయంత్రం 4.00 గంటలకు శ్రీ గండ రాజేశ్వర స్వామి దేవస్థానం, పురాణిపేట జగిత్యాల ప్రాంగణం లో వారికి అందచేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఆవోపా అధ్యక్షులు రాజేశుని శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు శ్రీ సత్యసాయి అభయ హస్తం, జగిత్యాల సభ్యులు (185) మంది నిరుపేదలకు పెండ్లికి కావలసిన సామాను అందజేసినారు వారికీ కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో రాజేశుని సుదర్శన్ - అంజనీ, రాజేశుని శ్రవణ్, రాజేశుని శ్రీనివాస్-సుమలత దంపతులు మరియు శ్రీ సత్యసాయి అభయ హస్తం, జగిత్యాల సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ ల ప్రత్యేక దృష్టి

వీడియో కాన్ఫరెన్స్లో భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 27(వుదయం):ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టు చేసే విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించామని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని నీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్ ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెల్లింపులు తదితర అంశాలపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయా శాఖల ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీకి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల భూసేకరణ విషయమే ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తమను సంప్రదించాలని సూచించారు. దీనికోసం ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని చిన్న కాళేశ్వరం, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఇచ్చిన మాట ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 9,10,11, 12 మిగితా పని పూర్తి చేసేందుకు కావలిసిన నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని, డాటా ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల బ్యాంక్ ఖాతాలో రెండు రోజుల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర అవసరాల మేరకు సన్న రకం ధాన్యం సేకరణ పకడ్బందీగా చేయాలని రైతుల ఖాతాల్లో రూపాయిల 500 బోనస్ పడేలా ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, ధాన్యం సేకరణ తక్కువ కాకుండా చూడాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పాటు అదనపు కలెక్టర్ బిఎస్ లత డిఆర్డిఓ రఘువరన్ , డీఎస్ఓ, జిల్లా మార్కెటింగ్ మేనేజర్,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రుల తో ఉపాధ్యాయుల సమావేశం

పెద్దవంగర, నవంబర్ 27 (వుదయం ప్రతినిధి):విద్యార్థుల జీవితంలో పదో తరగతి ఎంతో కీలకమని వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల లోపల, బయటి ప్రపంచంలో సైతం ఇతరులతో మెలిగేటప్పుడు సత్ ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటుగా తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమే అన్నారు. కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. సర్కారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యధిక స్థాయిలో 10 జీపీఏ సాధించి, పలువురికి ఆదర్శంగా నిలవాలని కోరారు. పట్టుదల, క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పది లో 100% ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఐదుగురు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి తల్లిదండ్రులకు ప్రతి రోజూ ఉదయమే వేకప్ కాల్స్ చేస్తూ చదివిస్తున్నామని తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. డిసెంబర్ మొదటి వారంలో ఉదయం నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం రాజలింగం, తఖీ పాషా,ముఖేష్, అంజయ్య, శ్రీధర్, సత్యం, సారయ్య, ప్రభాకర్, కరుణాకర్, రమేష్ ,సువర్ణ కరుణ హైమా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలి..... కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

కోదాడ,నవంబర్ 27(వుదయం) కోదాడ నియోజకవర్గ పరిధిలోని బండ పాలెం, నల్లబండగూడెం లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సజావుగా సాగుతున్నాయని, ఇప్పటివరకు లక్ష మెట్రిక్ టన్నులు జిల్లాలో కొనుగోలు చేశామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీ అయిన వెంటనే రైతుల ఖాతాలలో నగదు జమ అవుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 145 కోట్ల రూపాయల నగదు రైతుల ఖాతాలలో జమ చేశామని బోనస్ కూడా మరుసటి రోజే రైతుల ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రతి రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు కొనుగోలు కేంద్రాలు తెరిచే ఉంటాయని అన్నారు. కోతకొచ్చిన తర్వాతే రైతులు వరి కోయ్యాలని లేకపోతే తారు శాతం ఎక్కువగా ఉండి నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. అనంతరం బండపాలెం లోని పురాతన వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో కలెక్టర్ కు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో వాజిద్ అలీ,మండల వ్యవసాయ విస్తరణ అధికారి రజిని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మనోజ్ కుమార్ జైన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/(వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలా మనోజ్ కుమార్ జైన్ గత నాలుగు నెలల క్రితం ప్రమాదవశాత్తు కాలుకు శాస్త్ర చికిత్స జరిగింది.వైద్య సేవలు అనంతరం ఇంటికి చేరుకున్న ఆయనను డోర్నకల్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మంగళవారం మనోజ్ జైన్ ను పరామర్శించి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పార్టీ అండగా ఉంటదని భరోసానిచ్చారు.తొలుత జైన్ బ్రదర్స్ ఇరువురు ఎమ్మెల్యేకు పూలమాలతో స్వాగతం పలికారు.అనంతరం సుశీల్ జైన్ ను ఆత్మీయంగా పలకరించారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వీరన్నకాలా సుశీల్ కుమార్ జైన్, సర్వయా, కొత్త యాకయ్య, శ్రీరామ్ నాయక్ ,నంద్యా నాయక్, ఆకాష్ జైన్, అక్షయ్ జైన్ రవి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

గోతులమయంగా రేచిని రైల్వేస్టేషన్- తాండూర్ ప్రధాన రహదారి

- వాహనచోదకులకు తప్పని ఇబ్బందులు
- రోడ్డును కమ్మేస్తున్న పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలు
- పట్టించుకోని అధికారులు

బెల్లంపల్లి, నవంబరు27 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని కాసిపేట నర్సరీ నుండి రేచిని రోడ్ రైల్వేస్టేషన్ - తాండూర్ ప్రధాన రహదారి శిథిలవస్థకు చేరుకుంది. ఈ దారి గుండా పలు చోట్ల గోతులు ఏర్పడగా ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు ముళ్ల కంపలతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి ఆర్ అండ్ బీ నుంచి జాతీయ రహదారి పరిధిలోకి వెళ్లిపోవడంతో పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. సుమారు కిలోమీటర్ రహదారిపై పలు చోట్ల అడుగు, అడుగున్నర లోతు భారీ గోతులు ఏర్పడ్డాయి.. ఈ రహదారిపై ప్రధానంగా రైలు మార్గం ద్వారా వివిధ ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులు తాండూర్ మండల కేంద్రానికి ప్రజలు నిత్యం పగలు రాత్రి వేళల్లో రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలంలో గోతులు చెరువులను తలపిస్తున్నాయి. ఈ రహదారిపై ప్రయాణిస్తున్న వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో మండలంలోని కొన్ని రోడ్లపై ఏర్పడిన గోతులను అధికారులు తాత్కాలికంగా కంకర మట్టితో పూడ్చారు. ఈ రహదారిపై గోతులను పూడ్చకపోవడం వల్ల కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు రాకపోకలు సాగించడం కష్టంగా ఉంది. దీనిపై స్థానికులు మండల స్థాయి అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డును కమ్మేస్తున్న పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలు

రహదారికి ఇరువైపులా మొలిచిన పిచ్చిమొక్కలు ముళ్ల కంపలు పెరుగుతూ రోజురోజుకూ రోడ్డుపైకి వ్యాపిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవేళ అత్యవసర పరిస్థితిలో ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయాలంటే వారికి గగనమే అవుతోంది. మండల పరిధిలోని రేచిని రైల్వేస్టేషన్ రోడ్డు -తాండూర్ రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి రోడ్డుపైకి వ్యాపిస్తున్నాయి. కాగా రోడ్డు మలుపుల వద్ద ఈ సమస్య ఎక్కువగా ఉంది

. ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడటం లేదని వాహనదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు రహదారి నిర్వహణ గాలికి వదిలేయడంతో సమస్య పరిష్కారం కావడం లేదు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించే కంటే.. ముందే చర్యలు తీసుకుని పిచ్చి మొక్కలు కంపలను తొలిగించాలని అధికారులను ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోతలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న స్థానిక ఎస్సై సీఐ

ఊర్కొండ ,నవంబర్27(వుదయం ప్రతినిధి): రోడ్లపైన ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్లపై ధాన్యం ఆరబోస్తున్న రైతులకు అవగాహన కల్పిస్తున్న స్థానిక ఎస్ఐ సీఐ నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ప్రధాన రహదారి%చీ%% 167 జడ్చర్ల- కల్వకుర్తి హైవే ఇరువైపులా రోడ్ల పై ధాన్యం ఆరబోస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఆరబోయడానికి రోడ్లను వినియోగించుకుంటున్నారు. వరి ధాన్యం, జొన్న, మొక్కజొన్న పంటలను ఆరబోయడానికి సమీపంలోని రోడ్లను కల్లాలుగా వాడుకుంటున్నారు. ఉదయం ఆరబోసిన ధాన్యాన్ని సాయంత్రం కుప్పలు చేసి రాత్రిళ్లు అక్కడే ఉంచుతున్నారు. రాత్రి సమయంలో కుప్పలు గమ నించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్లపై ధాన్యం కుప్పల మీద నల్లటి కవర్ కప్పడంతో రాత్రి సమయంతో బీటీ రోడ్డు మాదిరిగానే కనిపిస్తున్నాయని. వాహనదారులు గమనించక పోతే ప్రమాదానికి గురవుతున్నారని. రోడ్లపై కల్లాలు చెయ్యకూడదని . రైతులకు అవగాహన కల్పిస్తున్న సానిక్ ఎస్ఐ వీరబాబు. సిఐ నాగార్జున.

వివాహ వేడుకల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే సతీమణి.

(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని బండయప్ప ఫంక్షన్ లో వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం దెగ్లూర్,జుక్కల్,క%శీ%గ్టి డోంగ్లీ మండలాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సతీమణి శ్రీమతి తోట అర్చన జుక్కల్ మండల కేంద్రంలో నూతన అయ్యప్ప స్వామి మందిరంలో ఏర్పాటు చేసిన పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.మరియు బిచ్కుంద మండల కేంద్రంలో నూతన గృహ ప్రవేశ వేడుకకు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో బిచ్కుంద మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్ నాథ్ పటేల్ తదితరులు ఉన్నారు..

ఘనంగా ముదిరాజ్ నాయకుని మనవడి పుట్టినరోజు వేడుకలు.

నవంబర్ 27 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండల కేంద్రం లో గల అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందినఇచ్చేంతల పద్మ బుచ్చయ్య రెండవ కుమారుడైనటువంటి ఇచ్చేంతల నరేష్. నర్మద యొక్క ప్రథమకుమారిని పుట్టిన రోజు వేడుకలు టేకుమట్ల మండల కేంద్రంలో గల అమ్మ గార్డెన్లో పెద్దల ఆశీర్వాదం లో ఘనంగా నిర్వహించడం జరిగిందని టేకుమట్ల ముదిరాజు మండల నాయకుడు ఇచ్చేంతుల బుచ్చయ్య పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో ముదిరాజుకు నాయకులు మరియు కార్యకర్తలు అందరూ హాజరైనారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు మాజీ సర్పంచ్లు ముదిరాజు కార్యకర్తలు ముదిరాజు మండల నాయకులు మండల అధ్యక్షుడు జక్కుల కుమార్ హాజరైనట్టు వారు తెలియజేశారు.